విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 5, జూలై 2025

నేడు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన.. అవసరమైతే కార్యాలయాల ముట్టడి

- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపు



విశాలాంధ్రబ్యూరో– అనంతపురం: రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై కూటమి ప్రభుత్వం అదనపు భారాన్ని మోపుతున్నదని, దీన్ని ప్రజా వ్యతిరేక అంశంగా సిపిఐ కార్యకర్తలు తీసుకుని అవసరమైతే విద్యుత్ కార్యాలయాలను ముట్టడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు కూటమి పార్టీలు అధికారానికి రాక మునుపు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరము విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తుల్లోకి అప్పగించేందుకు కుట్ర చేస్తుందని ఈ కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరిట ఇప్పటికే రూ.15485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందని , ఇప్పుడు గృహ వినియోగదారులపై కూడా స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగించి ప్రజా వ్యతిరేక ధోరణికి పాల్పడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు విద్యుత్ విధానాలన్నింటిని తీవ్రంగా వ్యతిరేకించారని, ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలంటూ ఉద్యమించారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఒప్పందాలను సమీక్షించకుండా కొనసాగిస్తున్న అనైతిక విధానాన్ని ఎండగట్టాలని జాఫర్ పిలుపునిచ్చారు. అదానీతో ఒప్పందాల వల్ల రాబోయే 25 ఏళ్ల పాటు రూ. లక్షా పది వేలకోట్లు భారం ప్రజలపై పడుతుందని అలాంటి ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో , విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల అమలను రద్దు చేయాలని ఆదానితో ఒప్పందాలను నిలిపివేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అవసరమైతే విద్యుత్ కార్యాలయాలను ముట్టడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-యాడికి: విద్యుత్ సమస్యలపై నేడు యాడికి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలపనున్నట్లు యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. శుక్రవారం తన నివాసంలో మాట్లాడుతూ గతంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని.. చెప్పారని, ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారని మండిపడ్డారు. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఆ ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, పల్లా రమేష్, రాజేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుళాయి స్వామి

విశాలాంధ్ర-రాయదుర్గం: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, శుక్రవారం రాయదుర్గం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కూరగాయలు అమ్ముతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుళాయి స్వామి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు అందక ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏడాది పూర్తి అయిన సందర్భంగా కూటమి నాయకులు సుపరిపాలన సంబరాలు చేసుకుంటున్నారరని, విద్యార్థులకు కావాల్సింది సంబరాలు కాదు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏడాది పూర్తయిన నారా లోకేష్ నేటికి పీజీ విద్యార్థుల పట్ల ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని మండిపడ్డారు. ప్రధానంగా కళాశాలలో సమయాన్ని మార్చడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పాత పద్ధతుల్లోనే సమయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంశాలపైన జూలై 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద మహా ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ నియోజకవర్గ అధ్యక్షులు శశి నియోజకవర్గ ఉపాధ్యక్షులు తరుణ్ పట్టణ నాయకులు మున్నా నవీన్ సచిన్ నాగరాజు వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కూడేరు: మండలంలోని జల్లిపల్లి గ్రామపంచాయతీ ఎంపీ యుపిఎస్ పాఠశాల 80 మంది పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ శుక్రవారం నోట పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్ప నాయక్ అభినందనలు తెలిపారు

మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోండి : ఎస్ఐ

విశాలాంధ్ర-శింగనమల: మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎస్సై విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలని, కుల, మత, భేద, భావాలు, పెట్టుకోకూడదని, వేడుకల్లో అల్లర్లకు తావుండరాదన్నారు. ఎవరైనా మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతకు 'ఆదాని' కంపెనీ ఉద్యోగ అవకాశాలు..

విశాలాంధ్ర-యాడికి: మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఆదాని గ్రూప్ కంపెనీ 3 నెలల ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తున్నారని ఎంపీడీవో వీర్రాజు శుక్రవారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మాస్టారూ..వెళ్లొద్దని కన్నీళ్ళు పెట్టుకున్న విద్యార్థులు..!!

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: సాధారణ బదిలీల్లో భాగంగా కంబదూరు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు హనుమంతరాయుడు మరో పాఠశాలకు వెళ్తుండగా విద్యార్థులు మా స్కూలు వదిలి వెళ్ళొద్దండి సార్ అంటూ కన్నీరు పెట్టుకున్నారు. శుక్రవారం ఈ దృశ్యాన్ని చూసిన ప్రతిఒక్కరూ చలించి పోయారు. ఆ ఉపాధ్యాయుడు విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని వారికి అనుగుణంగా విద్యా బోధన బాగా చేసేవాడని ఎంతోమందిని గురుకుల, ఏపీఆర్ఎస్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి ఎంపిక చేయించాడు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయుడిని అభినందించారు.

నేడు భైరవాణి తిప్ప కాల్వ పనులు ప్రారంభం..!

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గం రైతులకు సాగునీరు అందించే భైరవానితిప్ప, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాల్వ పనులకు శనివారం శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా నిధులు సమకూర్చి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం 4 గంటలకు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పనులను రాబోయే 16 - 20 నెలల్లో పూర్తిచేసి 114 చెరువులకు కృష్ణ జలాలు మళ్లిస్తామని చెప్పారు.

అల్లూరి సీతారామరాజు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం ఉరవకొండ లో ఏబీవీపీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏబీవీపీ ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, మన్యం వీరుడు, తెలుగు ప్రజలకు ఆరాధ్య దేవుడు 'వందేమాతరం' అంటూ నినదించిన గొంతు ఇంకా మలాంటి విద్యార్థుల గొంతుల్లో మారుమోగుతూనే ఉందన్నారు. దశాబ్దాలు గడిచినా విప్లవవీరుడి త్యాగం ఇంకా సజీవంగానే ఉందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివరాజ్, నాయకులు బాబు, సలీం కృష్ణా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని ఓబులాపురం గ్రామం టిడిపి నాయకులు టిడిపి మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తెప్ప గారి వెంకటేశులు లాయర్ రామకృష్ణ దుర్గప్ప బెలగల బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, YENDAPALLI JAYAPALUDU, S/o Y. RAJASEKHAR, residing at 8-1614, CSI compound, Thurakapalle Road, Gooty, Ananthapuramu, PIN 515401, Andhra Pradesh, India,
i have Changed my surname from YENDAPALLI JAYAPALUDU (old Name) to YENDAPALLE JAYAPALUDU (New Name). Henceforth, I, shall be known as YENDAPALLE JAYAPALUDU for all future purposes.

నాసిరకంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ భవన మరమ్మత్తులు

- కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్

విశాలాంధ్ర-పామిడి: ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్ మరమ్మతుల కోసం కూటమి ప్రభుత్వం దాదాపుగా 19 లక్షల రూపాయలు కేటాయిస్తే తూతూ మంత్రంగా పనులు చేశారన్నారు. రెండు నెలలకే సిమెంట్ ఫ్లోరింగ్ అంతా కూడా సీల్ పోయిందన్నారు. కాంపౌండ్ వాల్ సగంలో నిలబెట్టేశారని మండిపడ్డారు. హాస్టలలో మరమ్మతు పనులు ఇంత దుర్మానంగా చేస్తే జిల్లా అధికారులుకు దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉందన్నారు. మూడు సంవత్సరాల నుండి వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను నాసిరకంగా చేసి వదిలేసిన కాంట్రాక్టు పైన వెంటనే చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతిగృహాన్ని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పామిడి మండల నాయకులు ఫయాజ్,ఆసిఫ్, సల్మాన్,హర్షిత్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు..

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చెన్నైకు చెందిన ఫ్రీడమ్ ట్రస్ట్ సంస్థ అధినేత డాక్టర్ సుందర్,ట్రస్ట్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సేవెక్స్ టెక్నాలజీస్ సంస్థ అధినేత శ్రీమతి లతా జోషి, ముంబై వారి సౌజన్య సహకారాలతో అర్హులుగా గుర్తించిన 195 మందికి సుమారు రూ.25 లక్షల విలువ కలిగిన కృత్రిమ కాళ్లు చేతి కర్రలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... సమాజంలో ఎంతోమంది నిరుపేదలు వివిధ కారణాలతో విభిన్న ప్రతిభావంతులుగా ఉంటారని అలాంటి వారిని దాతలు మానవతా విలువలతో సేవా దృక్పథంతో ఒక్కొక్క కృత్రిమ కాలు ఖరీదు రూ.12,000/- కలిగిన వాటిని ఉదారభావంగా ఉచితంగా అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. అనేక ప్రాంతాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు దాతలను అభినందించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన మరియు విభిన్నప్రతిభావంతుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలు గడచినా పూర్తికాని హంద్రీనీవా

ఆకలి తీర్చలేని యోగాకి 300 కోట్లు ఖర్చు అవసరమా?

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: నాలుగు దశాబ్దాలు గడిచిన పూర్తికాని హంద్రీ నీవా కాలేదని, ఆకలి తీర్చలేని యోగాకి 300 కోట్లు కర్చు పెట్టడం అవసరమా.. అంటూ సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చిరుతల మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశాడు. శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం కార్యవర్గ సమావేశ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నందు ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి శివ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్లికార్జున హాజరై మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు, కేటాయించాలని, జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న హంద్రీనీవా పనులు పూర్తి ఇప్పటివరకు కాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం నారాయణ, అపోలో, ఆదాన్నిలాంటి కంపెనీలకు అప్పగించిదన్నారు. పేదలకు అందాల్సిన వైద్యాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి పాలకవర్గాలు తమ జేబులు నింపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్న నరేంద్ర మోడీని ఆనందపరచడానికి రాష్ట్ర, ప్రభుత్వం రూ.300 కోట్ల యోగా పేరుతో ఖర్చు చేసిందని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలోని 145 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువెళ్లి అమెరికా అధ్యక్షుడు కాళ్ళ కింద పెట్టాడన్నారు. ఆపరేషన్ సింధూరి పేరుతో చేసిన యుద్ధంలో ఎంతమంది టెర్రరిస్టులని చంపారో ఇంతవరకు ప్రకటించకపోవడం దారుణమన్నారు. మరోపక్క దేశంలో అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ చనిపోయిన వారి ముందు ఆనందంతో కేరింతలు కొట్టడం నరేంద్ర మోడీ అమిత్షాల రక్త దాహానికి పరాకాష్ట అన్నారు. ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రూరల్ మండలం కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి రామకృష్ణ, రాప్తాడు మండల కార్యదర్శి రవీంద్ర, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి, పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను వెంటనే పంపిణీ చేయండి

సిపిఐ కరవర్గ సభ్యుడు రహీం

విశాలాంధ్ర-పామిడి : లబ్ధిదారులకు టిడ్కో ఇంటి నిర్మాణం పూర్తి చేసి పేదలందరికీ పంపిణీ చేయని పక్షంలో మండల వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రహీం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సీపీఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని పామిడి పట్టణంలో 17వ వార్డు వడ్డే వీధిలో శనివారం సిపిఐ సమావేశాలు నిర్వహించి పామిడి పట్టణంలో వార్డు కమిటీలను ఎంపిక చేశారు సిపిఐ కార్యదర్శిగా శంకరమ్మ, సహాయ కార్యదర్శిగా వడ్డే అమ్మన్నీ,, కమిటీ సభ్యులుగా లక్ష్మీదేవి లక్ష్మన్న సత్యము ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచినా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సీపీఐ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి అనేక హక్కులు సాధించారని గుర్తు చేశారు. ఆర్టీసీ శాఖ ఇమాములు, రైతు సంఘం నాయకుడు రాముడు, సిపిఐ సీనియర్ నాయకుడు చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

హొస్పేట్ డ్యామ్ నుండి నీటి విడుదల

విశాలాంధ్ర-కణేకల్లు : ఆంధ్ర, కర్ణాటక, రాష్ట్రాలకు సాగు, తాగునీరును అందిస్తున్న కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి వరద కొనసాగుతుండడంతో టీబీ బోర్డు అధికారులు 6 క్రస్ట్ గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 14,136 క్యూసెక్కుల నీటిని నదికి వదులుతున్నారు. వాటితో పాటు 3 వేల క్యూసెక్కులను కలిపి మొత్తం 17,635 క్యూసెక్కులు నీటిని బయటికి వదులుతున్నారు. డ్యాం ఎగువ భాగంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా రిజర్వయరుకు 32,494 క్యూసెక్కుల ఇన్ఫ్లో నమోదైంది. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ 1633 అడుగులకు గాను 1625.46 అడుగులకు చేరుకుంది. ఇన్లో 32,494 క్యూసెక్కులు కాగా అవుట్లో క్యూసెక్కులుగా ఉంది.

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి…

-కార్మిక, ప్రజా సంఘాల నేతలు పిలుపు

విశాలాంధ్రబ్యూరో–అనంతపురం: ఎన్డీయే ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలైన లేబర్ కోడ్స్ ని రద్దు చేసి కార్మిక పాత పద్ధతిలో నున్న కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, వైఎస్ఆర్‌టియు సంఘాలు వ్యతిరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించాయి, ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని శుక్రవారం ఎన్జీవో హెూంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్,ఐ ఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డిలు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వారిని ఆనుకొని రీతిలో పాలన వుంటుందనే ఊదరగొట్టే ఉపన్యాసాలను ఇచ్చి అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరము కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్స్‌ని తీసుకొచ్చి కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పాత పద్ధతిలోనున్న కార్మిక చట్టాలను కొనసాగించకుంటే కార్మికుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శి చిరంజీవి, వి.కృష్ణుడు, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, వృకాసం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వన్నారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మంజు పాల్గొన్నారు.

డాటెడ్ ల్యాండ్స్ పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-అనంతపురం: నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వినోద్‌కుమార& అన్నారు.కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి కలెక్టర్ వినోద్ కుమార్.వి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతివారం ఒక మండలం నుంచి ఒక డాటెడ్ ల్యాండ్స్, ఒక 22ఏ కేసులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించి4 ఆమోదించగా, 13 తిరస్కరించగా, 2 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. దాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించి 1 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, ఆ కేసుని పునః పరిశీలించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డీఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

మూడు నెలల్లో అందుబాటులోకి అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడులో అన్న క్యాంటీన్‌ను మూడు నెలల్లో అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు..రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్‌కు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్‌ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్‌ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించారని పేర్కొన్నారు.

జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం

విశాలాంధ్ర/అనంతపురం: ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్‌ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, జీ తెలుగులో చూడవచ్చు. కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాండ్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ ఉంటుంది. ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్‌గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాండ్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఈ సీరియల్ చూడాల్సిందే.

నీరు వస్తున్నది.. పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తుంగభద్ర జలాశయంకు వరద నీరు భారీగా వస్తున్నది.. ఎగువ కాలువకు నీరు ఈ నెల 10న విడుదల చేయనున్నారు. ఈ మేరకు హెచ్చెల్సీ అత్యవసర మరమ్మత్తుల పనులు వేగంతంగా పూర్తి చేయాలని అనంతపురం హెచ్చెల్సీ ఎస్ఈఈ విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలోని ఉద్దేహాళ్, మల్లికేతి, నాగలపురం, దర్గాహొన్నూరు గ్రామాల వద్ద జరుగుతున్నా వంతెన, లైనింగ్ పనులను ఎస్ఈఈ విశ్వనాధొడ్డి, ఈఈ పార్థసారథి పరిశీలించారు. పనులు పూర్తి చేయడంలో అలస్యం చేస్తే సాగునీటిని సకాలంలో ఇవ్వలేమని రైతులు ఇబ్బందులు పడతారని అన్నారు. పనులు నాణ్యతగా ఉంటు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అందుబాటులో ఉండి పనులు చేయించాలని అధికారులుకు సూచించారు. వంతెనలు, లైనింగ్ పనులను త్వరాగ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 115వ కి. మీ నుండి 189 కి.మీ వరకు 11 పనులు రూ.34 కోట్లుతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ దివాకరరెడ్డి జేఈఈ అల్తాఫ్ పాల్గొన్నారు.

వైశ్య జాతి మణిహారం రోశయ్య

విశాలాంధ్ర-అనంతపురం: వైశ్య జాతి మణిహారం శ్రీ కొణిజేటి రోశయ్య అని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముడియం రమణ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అనంతపురం ప్రెస్ క్లబ్‌లో సభ నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముడి యం రమణ మాట్లాడుతూ... రాజకీయ రంగంలో తనదైన శైలిలో ముఖ్య మంత్రి గా, గవర్నర్‌గా రాష్ట్ర ప్రజలకు సేవలు అందజేశారన్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. స్థానిక గుత్తి రోడ్ ఎన్టీఆర్ మార్గంలోని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాయల సీమ రీజియన్ చైర్మన్ నగరూరు చంద్ర మహేష్, ముఖ్య విశిష్ట అతిథిగా ఆర్య వైశ్య మహాసభ పొలిటికల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి సింధనూర్ నాగరాజు, ఆర్యవైశ్య నాయకులు భూపాల ప్రభాకర్,ఇల్లూరి సురేష్, మాకం సురేష్, శివ పాల్గొన్నారు.

రోశయ్య సేవలు ఎనలేనివి..

విశాలాంధ్ర-గుత్తి : స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద గల ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాకం శ్రీకాంత్, కోట రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ రోశయ్య సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మధుసూదన్ గుప్తా, కలుగొట్ల కిషోర్ బాబు, నాగసుదర్శన్, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు హరి పాల్గొన్నారు.

ఉచితంగా మందులు పంపిణీ ..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : ముదిగల్లు గ్రామంలో శుక్రవారం పశు వైద్యాధికారులు ఉచిత మందులు పంపిణీ చేశారు. సుమారు 2000 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్లతీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి టీకాలైన అందజేస్తా మన్నారు. పశువైద్య సిబ్బంది రామమూర్తి, నాయుడు, రమణ గొర్రెల యజమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 5, జూలై 2025

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఎంపీ పార్థసారథి

విశాలాంధ్ర-కొత్త చెరువు: ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఎంపీ పార్థసారథి, తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం మరుకుంటపల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ముందుగా గ్రామంలో బీరప్ప స్వామి ఆలయం వద్ద రూ.10లక్షలతో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని , 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు రెండు రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పని చేస్తున్నారని అభినందించారు. వడ్డెర సామాజిక వర్గానికి 80 లక్షలతో ఎంపీ లాండ్స్ ద్వారా ఒక కళ్యాణ మండపాన్ని ఓడి చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు , కురుబలకు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి రూ 10 లక్షలు మంజూరు చేసిన ఎంపీ పార్థసారథిని ప్రత్యేకంగా అభినందించారు. ఇంటింటికి ఎమ్మెల్యే తిరుగుతూ మహిళలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రజకుడిని ఆప్యాయంగా పలకరించి కొద్దిసేపు దుస్తులను ఐరన్ చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని పాపరెడ్డిపల్లి సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థులకు వాంతులు విరోచనాలు జ్వరాలతో అస్తవస్థకు గురయ్యారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు తెలిపిన వివరాలు..గురువారం మధ్యాహ్నం అన్నం పప్పు రసం తిన్నారు. అదే సాయంకాలం అన్నం సాంబారు తినడంతో దాదాపుగా 20 నుంచి 30 మంది దాకా అర్ధరాత్రి అనంతరం వాంతులు విరోచనాలు జ్వరాలతో ఇబ్బందిపడ్డారు. పాఠశాల సిబ్బంది శుక్రవారం సోమందేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు తెలియజేయడం తో వారు పాఠశాలను సందర్శించి తగిన వైద్యం అందించారు. ఈ విషయం. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా వైద్యాధికారి, ఉపవైద్యాధికారి పాఠశాల విద్యార్థులను ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలందించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఏడుగురికి జ్వరం వచ్చిందని, 18 మందికి వాంతులు విరోచనాలు జరిగాయని ప్రస్తుతం ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదనిన్నారు. విషయం తెలుసుకున్న పలువురు ప్రజా సంఘాలు, పెనుకొండ నియోజకవర్గ ప్రతిపక్ష నేత ఉషశ్రీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు అనంతరం ఉషశ్రీ విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ పాఠశాల ప్రాంగణం లో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

పెనుకొండ నియోజకవర్గ ప్రతిపక్ష నేత ఉషశ్రీ చరణ్ పాఠశాలను సందర్శించే సమయంలో అదే సమయంలో మంత్రి సవిత పాఠశాలకు వస్తుందా నేపథ్యంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాఠశాల ప్రాంగణంలో ఉండడం జరిగింది. ఉషశ్రీ విద్యార్థులకు సరైన సదుపాయాలు వైద్య సౌకర్యాలు కల్పించలేదని, గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలని మట్లాడు తుండడంతో తెలుగుదేశం నాయకులు ఉషశ్రీ వైసిపి నాయకులను బయటకు పంపాలని నినాదాలు చేశారు, అనంతరం వైసిపి నాయకులు కూడా మంత్రి సవిత డౌన్ డౌన్ నినాదాలు చేయడంతో ఇరు పార్టీల మధ్య ఘర్షణ తీవ్రస్థాయికి రావడంతో ఒకరికి ఒకరు విమర్శించుకుని నూకలాడుకొని తిట్టుకున్నారు. సీఐ నేతృత్వంలోనే పోలీసులు ఘర్షణ జరగకుండా పంపించారు.

కందుల మినీకిట్ల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : మండలంలోని దర్శనమల గ్రామంలో సబ్సిడీ కందుల మినీకిట్లను నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు రైతులకు పంపిణీ చేశారు. ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ లక్ష్మానాయక్ మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని తెలియజేశారు. కగ్గోలు హరీష్ బాబు మాట్లాడుతూ కందుల మినీకిట్లను ప్రభుత్వము పూర్తిగా 100 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తోందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఎంపీఈఓ రాజేశ్వరి, సెక్రటరీ మనోహర్ రెడ్డి, ధర్మవరం మండల బిజెపి అధ్యక్షుడు చంద్ర, నాయకులు ధనుంజయ, నరేష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లపై దాడులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎర్రగుంట దేవి నర్సింగ్ హోమ్ వెనుక భాగాన నాలుగు ఇసుక రీచ్‌లపై శుక్రవారం రెవెన్యూ అధికారులు దాడి చేశారు. తహసీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ దేవి నర్సింగ్ హోమ్ వెనుక భాగాన 4 ఇసుక రీచ్ లను తనిఖీ చేశామని, ఒకటి మాత్రం ఇంటి నిర్మాణానికి చట్ట ప్రకారం అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. తదుపరి మూడు ఇసుక రీచ్ లపై ఇసుక పరిణామం బట్టి రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలు మొత్తం 45 వేల జరిమానా విధించినట్లు చెప్పారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవ్వరూ కూడా ఇసుకలు తరలించరాదని, నిల్వ ఉంచరాదని తెలిపారు

శాకాంబరీ దేవిగా పెద్దమ్మతల్లి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాలే వీధిలో వెలిసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆషాడమాసం వారాహి నవ రాత్రుల సందర్భంగా శాకాం బరి దేవిగా దర్శనమిచ్చింది. అర్చకులు వివిధ కాయగూంలతో అలంకరించారు. ఈ కార్యక్రమం బుగ్గ వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు లలిత సహస్ర నామ పారాయణం చేశారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం : ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుండి 15వ తేదీ వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర సమితి పిలుపు ఇచ్చిందని, 15న చలో విజయవాడ కార్యక్రమంను చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా 21000 నుండి 24 వేల రూపాయల వేతనాలు, జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికు లకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏడు నెలల నుండి పెండింగ్లో నున్న గొల్లపల్లి వాటర్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలన్నారు. ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, సుబ్రహ్మణ్యం, గిరి, మారుతి, నందీష్, శివ శంకర్, ఐరన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, అభిషేక్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

తొలి అడుగులో మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర పెనుకొండ : మత్స్యకారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. పెనుకొండ మండలం గొల్లపల్లి రిజర్వాయర్ లోకి మంత్రి సవిత 20 లక్షల చేప పిల్లలను వదిలారు.అనంతరం మాట్లాడుతూ మత్స్యకారులు కుటుంబీకుల జీవనోపాధి కి అండగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల వృత్తి పట్ల నిర్లక్ష్యం చేసిందని, మత్స్యకారులకు ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కుతుం దన్నారు. అనంతరం ఏడాది కాలంలోనే చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. కార్యక్రమం లో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్, కో కన్వీనర్స్ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

దాడిలో టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర, గోరంట్ల, మండలంలోని ముత్తారాయన తండా గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మద్యం సేవించి గొడవకు దిగి టీడీపీ కార్యకర్త లోకేష్ నాయక్ (40)పై కట్టెతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ మద్యానికి బానిసై గొడవలకు,అల్లర్లకు అలవాటు పడ్డాడు. లోకేష్ నాయక్ మందలించడంతో మనసులో పెట్టుకొని, శుక్రవారం లోకేష్ నాయక్ తన ఇంటి వద్ద ఆవుకు నీళ్ళు తాపుతుండగా మద్యం తాగి భాస్కర్ నాయక్ కట్టెతో బలంగా తలపై కొట్టడంతో అతను అక్కడి కక్కడే కిందపడి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి,శ్రీనివాసులు, రాఘవ నాయుడు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఎస్‌టీయూ ఆధ్వర్యంలో బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సాధారణ బదిలీలు పదోన్నతుల్లో భాగంగా పదోన్నతులు, బదిలీ పొందిన ఉపాధ్యాయులకు బదిలీపై కొత్తగా మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు స్థానిక ఎంఆర్సిలో ఎస్‌టీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్‌నాయక్ మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్యనందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం మన సాంస్కృతిలో భాగమన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు సర్వ సాధారణం అన్నారు. పదోన్నతులు బదిలీలు పొందిన ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు యాదవ్, శిరీష, మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, రమణా నాయక్, షఫీ, శంకర్, సుదర్శన గోపాల్, షరీఫ్, శంకర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, పూర్ణానందరెడ్డి, హబీబుల్లా, వరలక్ష్మి, రుక్సాన, లక్ష్మి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, మండలాధ్యక్షులు రామాంజినేయులు, శ్రీనివా సులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కాసిం సాబ్, పర్వత రెడ్డి, గంగాధర మరియు ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జ్ జయ నందా రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన విశాలాంధ్ర దినపత్రిక జిల్లా బ్యూరో ఇన్‌చార్జి జయనందారెడ్డిని శుక్రవారం ముదిగుబ్బలో జరిగిన ఓ కార్యక్రమంలో విశాలాంధ్ర పత్రిక సత్యసాయి జిల్లా పాత్రికేయులు ఘనంగా సన్మానించారు, స్థానిక ఆర్టిటి కార్యాలయంలో విశాలాంధ్ర పత్రిక సత్య సాయి జిల్లా పాత్రికేయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పత్రిక ఉమ్మడి కర్నూలు, అనంతపురం ,జిల్లాల బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ తో పాటు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ ఆ పార్టీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య ,సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టరేట్ గ్రహీత జైనందా రెడ్డిని ఘనంగా సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలోనే కాక సామాజిక సేవా రంగంలో కూడా విశేషమైన సేవలు అందించి పాత్రికేయ రంగానికి వన్నెతెచ్చిన జైనందా రెడ్డిని తమిళనాడులోని ఏషియన్ ఇంటర్నేషనల్ అకాడమీ యూనివర్సిటీ డాక్టరేట్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని కొనియాడారు, అలాగే ఏపీడబ్ల్యూజేయు ఉపాధ్యక్షుడిగా పత్రికరంగంలో విశేషమైన సేవలు అందిసూ మిగతా పాత్రికేయులకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు, విలేకరులు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే తన ప్రతిభా పాటవాలతో ఆ పత్రిక జిల్లా బ్యూరో ఇన్‌చార్జి స్థాయికి ఎదగడమే గాక సామాజిక సేవ రంగంలో కూడా తనదైన శైలిలో దూసుకెళ్తూ డాక్టరేట్ పట్టా పొంది ఆదర్శంగా నిలిచారని వారు జయనందారెడ్డిని అభినందనలతో ముంచెత్తారు,

విద్యార్థినికి మాజీ జెడ్పిటీపీ చేయూత

విశాలాంధ్ర-రొద్దం : స్థానిక పంచాయతీ చిన్న గోలపల్లి గ్రామానికి కమ్మ శ్రీరాములు కూతురు గుణవతి ఇంజనీరింగ్ విద్య చదువుతున్నది ఆర్థిక ఆర్థిక స్తోమత లేకపోవడం తెలుసుకుని మాజీ జెడ్పీటీసీ ఈ.చిన్నప్పయ్య రూ45,000 విలువ గల ల్యాప్‌టాప్ విద్యార్థి తండ్రి శ్రీరాములుకు అందజేశారు. విద్యార్థి బీటెక్ చదువుకోవడానికి తనవంతు చేయూత అందించారు. విద్యార్థి తండ్రి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల్ కన్వీనర్ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు హాజరై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, మార్కెట్ యాడ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, శ్రీదేవి, అంజనమ్మ పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధితో సర్వతోముఖాభివృద్ధి

విశాలాంధ్ర-గుడిబండ: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను అన్ని రంగాల్లోనూ సర్వతో ముఖాభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఎంపీడీవో కేశవరెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం సందర్భంగా మండల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అన్ని రంగాల్లోనూ విస్తృతంగా అభివృద్ధి చేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ యంపిడిఓ నాగరాజనాయక్, పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-లేపాక్షి: అడవి బిడ్డల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరంలో పోరాట ప్రతిమను అందిపుచ్చుకొని తెల్లదొరల పాలనపై ఓ ఆయుధంలా పోరాటం చేసిన మహా వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర సమయంలో తెల్ల దొరలపై ఆయన అవలంబించిన ఇది విధానాలను తెలియజేశారు. డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి రెడ్డి రెవెన్యూ సిబ్బంది అన్ని కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు..

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో ముదిరెడ్డిపల్లి సెక్షన్ పరిధిలోని మనేసముద్రం, కొట్నూరు సబ్ స్టేషన్ పరిధిలోని మనేసముద్రం, మలుగురు, యం.రంగాపురం, నందమూరినగర్, గొల్లపల్లి, ఊటుకూరు,ముద్దిరెడ్డి పల్లి, సింగిరెడ్డి పల్లి, కొట్నూరు, కొల్లకుంట, కగ్గళ్ళు, గుడ్డంపల్లి, యం.బీరేపల్లి పై గ్రామాలలో సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా నేడు ఉదయం 9-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారుతెలిపారు.

అల్లూరి సీతారామరాజు సేవలు చిరస్మరణీయం ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మహేష్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని, బ్రిటిష్ పాలలను ఎదిరించి స్వరాజ్య సాధనలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం వారితో కలిసి ఆయన చేసిన స్వాతంత్ర పోరాటం చిరస్మరణీయదని తెలిపారు. అందుకే ప్రభుత్వము కూడా అల్లూరీ సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా అధికారులు సిబ్బంది నడుమ నిర్వహించుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. బ్రిటిష్ పాలలను ఎదిరించి స్వరాజ్య సాధనలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన గొప్ప వీరుడు అని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామపంచాయతీలో సందర్శించి ఇంటింటికి చెత్త సేకరణ, వీధుల్లో ఉండే విద్యుత్ దీపాలు పనితీరు, పశువుల నీటి తొట్టెల వాడకం, పారిశుద్ధ్య పనులు గూర్చి వారు క్షుణ్ణంగా పర్యవేక్షించారు. పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

విధులకు హాజరు కాని ఉద్యోగులకు మెమో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని మేకలచెరువు సచివాలయంను శుక్రవారం ఎంపీడీవో ఆర్ పార్థసారథి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్,వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే విధుల్లో ఉండటంతో ఆయన విస్మయం వ్యక్తం చేశారు. మూమెంట్ రిజిస్టరు,పలు రికార్డులు తనిఖీ చేశారు. విధులకు హాజరు కాని ఉద్యోగులకు మెమోలు జారీ చేస్తామని ఎంపిడివో తెలిపారు.

జనాభా విద్యపై జిల్లాస్థాయి పోటీలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఈనెల ఏడవ తేదీన చిత్రలేఖనము, వ్యాసరచన పోటీలు జరుగునని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనాభా విద్యపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడం కోసం పొగాకు, మత్తు పదార్థాల దుర్వినియోగం, నివారణ, లింగ సమానత్వం, గౌరవం అనే విభాగాలపై ఈ నెల నాలుగో తేదీన ఉమ్మడి జిల్లాలోని జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలలో పోటీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో మొదటి, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు ఈనెల 9వ తేదీన బుక్కపట్నంలోని ప్రభుత్వ డైట్ కళాశాల నందు జిల్లా స్థాయి పోటీలు జరుగునని తెలిపారు.మరిన్ని వివరాలకు 9441615958 నెంబర్ నందు సంప్రదించాలని ఆయన కోరారు.

దళితజాతికి చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-మడకశిర: ఇటీవల గుంటూరు జిల్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చీలి సింగయ్య ఎస్సీ మాదిగ కులానికి చెందిన వ్యక్తిని కించపరిచే విధంగా కుక్కతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత జాతికి క్షమాపణలు చెప్పాలని శుక్రవారం వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్ చేశారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందిన వ్యక్తిపై సీఎం చంద్రబాబు నాయుడు ఎస్సీ మాదిగ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడటం దారుణం అన్నారు. గతంలో సైతం చంద్రబాబు నాయుడు ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలి అనుకుంటారా అనే మాటలు ఉద్దేశపూర్వకంగానే మాట్లాడారని, ఆయన తీరు మార్చుకోవాలని సూచించారు.

ఉత్సాహంగా..సుపరిపాలలో తొలి అడుగు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని హులికుంట మన్నార్లహళ్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జీ.కే ఈరన్న కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,ఆధ్వర్యంలో ఉత్సహంగా తెదేపా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారుల ఇంటింటికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రతి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ దొమ్మరహట్టి మీ సేవ వెంకటేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి వి.ఎస్ హళ్లి నారాయణప్ప టిడిపి సీనియర్ నాయకుడు నాగరాజు, హరికృష్ణ రమేష్ పాల్గొన్నారు.

సుపరిపాలన కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని అగ్రహారం గ్రామాలలో , ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలన వివరిస్తూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, తల్లికి వందనం అమలు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పరిశ్రమలు నెలకొల్పడం, అనేక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు తాగునీరు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రేషన్ కార్డ్, విద్యుత్ సమస్య, ప్రభుత్వ ఇల్లు, వైద్య ఆరోగ్య, సేవల, సమస్యల గురించి అధికారులతో మాట్లాడి త్వరగ పరిష్కరించాలని సూచించారు. మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్ నవీన్ , మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి శివరుద్రప్పా చంద్రశేఖర్ గౌడ్ రాధాకృష్ణ సర్పంచ్ ధనుంజయ కో కన్వనర్ చెన్నప్ప, పిఎస్ ప్రసాద్, దాదు ,మార్కెట్ యార్డు మెంబర్ విరూపాక్షి హనుమంతు పాల్గొన్నారు.

వివేకానందుని సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-ధర్మవరం: దేశ యువతను ముందుకు నడిపిస్తూ వారిని సన్మార్గంలో వెళ్ళేలా కృషిచేసిన స్వామి వివేకానంద సేవలు చిరస్మరణీయం అని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. శుక్రవారం రేగాటిపల్లి రోడ్డు వద్దగల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో వివేకానంద వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్చార్జి రమేష్ అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, జయకృష్ణ,శిరీష పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాల గడువు పొడిగింపు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరడానికి డిఐఈఓ సయ్యద్ మౌలా ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడుగిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వనిత వాణి, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. కళాశాలలో హెచ్ ఇ సి గ్రూపు, సీఈసీ, బైపీసీ, ఎంపీసీ, ఎమ్మెల్సీ,, సిరికల్చర్ గ్రూపులు కలవని తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కూడా బాలురకు కలదని, డిజిటల్ టీచింగ్ కూడా కలదని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 779951668కు సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్, బైపీసీ గ్రూప్, సీఈసీ, హెచ్ఈసి, ఒకేషనల్ గ్రూపులలో ఎంఎల్టిటీ, ఎంపీహెచ్డబ్ల్యూ, పోయే గ్రూపులు కలవని తెలిపారు. మధ్యాహ్న భోజనం తో పాటు ఉచితంగా టెస్ట్ బుక్కులు నోర్సులు బ్యాగు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9885751908కు సంప్రదించాలని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు తాము పెద్ద ఎత్తున పోరాడుతామని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగార్జున రెడ్డి , డిపో కార్యదర్శి ముస్తఫా తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పదోన్నతులను వెంటనే అమలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సొంతముగా కొనుగోలు చేసి ఆర్టీసీనే వాటిని అమలుపరచాలని తెలిపారు. డబుల్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగులకు డిడి అమౌంటు వెంటనే పెంచాలని, ఈహెచ్ ద్వారా వైద్య సౌకర్యాలు పాత పద్ధతుల్లోనే అందించాలని కోరారు. కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కార్యదర్శి నరసింహులు, ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ ,పెద్దక్క అరుణమ్మ, గ్యారేజ్ కార్యదర్శి మల్లికార్జున, సుధాకర్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్మన్న తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

పుడమి తల్లి రుణం తీర్చుకోవాలి...

విశాలాంధ్ర-ధర్మవరం: భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్ ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ,ఎన్ ఎస్ ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియంలో ఏక్ పేడ్ మా కే నామ్ పై యువతకు పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జీ. శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ప్రాసిపాల్ జే. వి. సురేష్ బాబు, ఆంగ్ల అధ్యాపకులు వై. రాజేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత. కె.జయమారుతి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లికార్జున పాల్గొని వాటి విశిష్టతను తెలియజేశారు. అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితంలో తల్లి తండ్రి గురువుల మీద భక్తి గౌరవాన్ని కలిగి ఉండాలని, మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. పెయింటింగ్ కాంపిటీషన్ విజేతలకు మెమెంటో, కేంద్ర ప్రభుత్వంచే జారి చేసిన ప్రశంసా పత్రాలను అందించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 5, జూలై 2025

అల్లూరి జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-అనంతపురం: కలెక్టర్‌లోని రెవెన్యూ భవన్ నందు శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ మరియు పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన చేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో స్వతంత్రోద్యమం ఎగసిపడుతుంటే తెలుగు రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా అడవుల్లో అగ్నికణంలా అల్లూరి సీతారామరాజు పుట్టారని అన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందని అని అన్నారు. అల్లూరి చూపిన ధైర్యం త్యాగం దేశభక్తి మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన మహనీయుడని కొనియాడారు.. అనంతపురం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని అల్లూరి సీతారామరాజు వేషధారణ పాత్ర ఆకట్టుకుంది.

కార్యక్రమంలో డీఆర్వో మలోలా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాటకశాఖ అధికారి జయకుమార్, గిరిజన పాఠశాలల విద్యార్థులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, దలవాయి వెంకటనారాయణ, వన్నూరప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, బండి కాశీ విశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామ రాజు జయంతి

విశాలాంధ్ర-ఆగళి : స్థానిక మండల ప్రజా పరిషత్, రెవిన్యూ కార్యాలయంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఏపీ ఓ మంజునాథ్ ఎ జూనియర్ అసిస్టెంట్ అమృత వల్లి, సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న, వీఆర్వోలు నరసింహమూర్తి,కుమారి, లావణ్య, వరలక్ష్మి, జూనియర్ ఇంజనీర్ ఈరన్న,కంప్యూటర్ ఆపరేటర్ బాలకృష్ణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తిప్రదాత

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుక నిర్వహించారు. తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన సాయుధ పోరాటం చేసి నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాలు గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆ మహానుభావుని ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలని నేటి యువత కూడా ఆయన ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలని అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాటం చేసి చివరకు తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి,మండల సర్వేయర్ ఫణి కిషోర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి..

విశాలాంధ్ర-గుత్తి: బేతాపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాథ్ అధ్యక్షతన శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ బాలాజీ మెడికల్ యజమాని గోపాల్ రూ.5 వేల విలువగల కుర్చీలను, మాదన్న రూ.3 వేల విలువగల కుర్చీలను వితరణ చేశారు. అనంతరం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను సన్మానించారు. 10వ తరగతిలో స్కూల్ ప్రథమ శ్రేణిలో ద్వితీయ శ్రేణిలో తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణతను కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న నిరుపమా గణిత శాస్త్రంలో 90 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.20వేల రూ.ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు నగదు రూపంలో అందజేశారు. ఏడుగురికి రూ.1000 చొప్పున అలాగే సైన్స్‌లో 90 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు సులోచన నగదు బహుమతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళపతి, సులోచన, శివప్రసాద్, రవీంద్రనాథ్ రెడ్డి, నరేంద్రనాథ్ గౌడ్, నిరూపమ, రామకృష్ణయ్య పాల్గొన్నారు.

పత్తి రైతులను తక్షణమే ఆదుకోండి : వైసీపీ డిమాండ్

విశాలాంధ్ర-మడకశిర : నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పత్తి విత్తనాలను (క్రాస్ పత్తి)కొనుగోలు చేస్తామని చెప్పిన కంపెనీలు ఇప్పుడు కేవలం ఎకరాకు రెండు నుండి రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని తెలియజేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ సహా సంచాలకులు మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి, పార్టీ ఒక్కలిగా విభాగ అధ్యక్షులు రంగే గౌడ్,నియోజకవర్గ వివిధ కమిటీల అధ్యక్షులు గంగాధర్ గౌడ్,శేషాద్రి,మల్లికార్జున,పత్తి రైతు జిల్లెడు గుంట మనోహర్ రెడ్డి,అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి,శంకరగల్లు ఎంపీటీసీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఆనందా రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్త%శీ%గా దాదాపు ఐదువేల ఎకరాలలో పత్తిని రైతులు సాగు చేస్తున్నారని ప్రస్తుతం కంపెనీలు వ్యవహరిస్తున్నా వైఖరి వలన రైతులు 200 కోట్ల రూపాయలు నష్టపోతున్నారని, రైతులకు పంట పూర్తి అయ్యే సమయానికి దాదాపు 100 కోట్ల రూపాయలు పెట్టుబడి కింద ఖర్చు అవుతుందని పేర్కొన్నారు.కూలీలకు కూడా మెరుగైన వేతనంతో 20 లక్షల పని దినాలు లభిస్తాయని దీనివలన రైతులతో పాటు కూలీలకు కూడా ఇబ్బంది ఎదురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల పండించిన మొత్తం ఉత్పత్తిని కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు.గతంలో వలె పెట్టుబడికి ఆర్థిక సహాయం అందించాలని దీనికి కంపెనీలను అంగీకరించే విధంగా చర్యలు తీసుకొని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఉత్పత్తి అయ్యే విత్తనాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవా లన్నారు.ఇప్పటికే రైతులు తీవ్ర ఆందోళన తో ఉన్నారని కొంతమంది రైతులు పంటలు కూడా తొలగిస్తున్నారన్నారు .ప్రభుత్వం గత ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నా కూడ నియోజకవర్గాన్ని కరువు మండలాలుగా ప్రకటించకుండా కాలం గడుపుతున్నారన్నారు. ఈ విషయంలో ఉదాసీనత వైఖరి వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఈ విషయంలో అసలు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

స్థానిక సంస్థల బలోపేతానికి విధి విధానాలు

మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్

విశాలాంధ్ర-హిందూపురం : హర్యానా గుర్గావ్ నందు రెండు రోజుల చైర్ పర్సన్‌ల జాతీయ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్లు సాధించిన ప్రగతి పై అవగాహన కల్పించారు. పలు అంశాలపై చర్చలు జరిపారు. స్థానిక సంస్థలు తక్కువ ఆదాయ వనరులు కలిగి ఉంటాయని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా నిలిచి, నిధులు కేటాయించడంతో పాటు స్థానిక సంస్థలను బలోపేతం కావడానికి పెద్ద చర్యలు చేపట్టాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యానికి ఇంజన్ లాంటివారని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా మునిసిపల్ చైర్ పర్సన్ లు హర్యాన గవర్నర్ దత్తాత్రేయ గారిని ప్రత్యేకంగా మాట్లాడారు.

ఘనంగా డీసీసీ అధ్యక్షులు వైమధుసూదన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి 63వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతపురంలోని ఆయన స్వగృహంలో జరిగిన వేడుకలలో ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్‌కట్ చేసి డీసీసీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్బాస్, షోయబ్, పార్టీ నాయకులు కౌకుంట్ల శీను పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు...

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని కమ్మూరు గ్రామం నందు మొహరం పండుగ సందర్భంగా, గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ పీర్ల పండగ సందర్భంగా అలాగే వర్షాకాలం రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సీనియర్ అసిస్టెంట్ యన్నప్ప మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామానికి చెందిన యన్నప్ప(48) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. యన్నప్ప ఆమడుగురు, విడపనకల్లు, కళ్యాణదుర్గం బొమ్మనహాలు, కనేకల్లు మండలాల్లో వీఆర్వో పనిచేశారు. పదోన్నతిపై గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. యన్నప్ప ఎక్కడ పనిచేసిన ప్రజలు మరియు అధికారుల యొక్క మన్ననలను పొందారు. పనిచేసిన ప్రాంతంలో పేద ప్రజలకు మంచి సేవలు అందిస్తూ పేదల పక్షపాతగా నిలిచారు. ఆయన మృతి పట్ల రెవిన్యూ అధికారులు, సిబ్బంది, మిత్రులు,ప్రజా సంఘాలు, జర్నలిస్టులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యన్నప్పకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఉరవకొండ మండలం వెలుగొండ గ్రామంలో యన్నప్ప భౌతిక గాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

చిరు వ్యాపారులు ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలి

ఇంచార్జ్ ఈవో శశికళ

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బస్టాండ్ ఆవరణలో శుక్రవారం గంపవ్యాపారులు, అంగళ్ళ నిర్వహణతో పాదచారులు వాహన రాకపోకలకు, ఆటో స్టాండ్ లో ఆటోలు క్రమ పద్ధతిలో లేకుండా తీవ్ర అడ్డంకిగా ఉండేదన్న సమాచారం తెలుసుకున్న ఇంచార్జ్ ఈవో శశికళ క్షేత్రస్థాయిలో చిరు వ్యాపారుల వద్దకు చేరుకుని సంయమన ధోరణిలో సలహాలు సూచనలు ఇచ్చారు. దీంతో వారు స్వచ్ఛందంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఈవో చెప్పిన విధంగానే ముసలుకున్నారు. మెయిన్ బజార్లో చెత్త సేకరణను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రామ్ సతీష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-రొళ్ల : మండలంలోని రత్నగిరి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గుండె వైద్య శిబిరానికి దాదాపు200 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చి వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు సూచనలు తీసుకొన్నారు. హిందూపురం తేజ హార్ట్ సెంటర్ వైద్యులు, రత్నగిరి శ్రీ కొల్లాపురి మెడికల్స్ వారు, రొళ్ళ లాస్య డయాగ్నోస్టిక్ వైద్యులు, యువకులు పాల్గొని వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారికి సహాయ సహకారాలు అందించారు. నిర్వాహకులు వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు. నిర్వాహకులు డాక్టర్ నాగలింగాచార్ సోదరుడు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, పండితులు ప్రకాశాచార్ మాట్లాడుతూ చారిత్రాత్మ ప్రదేశమైన రత్నగిరి వంటి గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే గ్రామీణ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది అన్నారు.

దేశ సేవ కోసం విద్యార్థి శక్తిని మేల్కొల్పిన ఏబీవీపీ..

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యార్థి హక్కుల కోసం 77 ఏళ్ల పాటు పోరాడిన ఏబీవీపీకు సాక్షంగా ధర్మారంలో శోభాయాత్రను నిర్వహించడం జరిగిందని, దేశ సేవ కోసం విద్యార్థి శక్తిని మేల్కొల్పిన ఏబీవీపీ ఘన చరిత్ర కీలకమైనదని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు.అఖిల భారతీయ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధులపై మూడు వేల మందికిపైగా విద్యార్థులు జెండాలతో, నినాదాలతో ఊరేగిపోయారు. విద్యార్థుల సమూహంతో ధర్మవరం పట్టణం సందడిగా మారింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఏబీవీపీ 77 సంవత్సరాల విజయ ప్రస్థానంలో విద్యార్థి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది అని, విద్యార్థి సమస్యలు ఉన్న ప్రతి చోటా పరిషత్ చైతన్యాన్ని చూపింది అని తెలిపారు. విద్యార్థులు దేశ భవితవ్యానికి మూలస్తంభాలుగా మారాలన్న దిశగా ఏబీవీపీ చేస్తున్న కృషి అభినందనీయం అని తెలిపారు. అలాగే, ఎమర్జెన్సీ సమయంలో దేశంలో చీకటి పాలన ఏర్పడినప్పుడు, ఏబీవీపీ కార్యకర్తలు దేశంలోని స్వేచ్ఛా విలువల కోసం కారాగార జీవితాలను అనుభవించారని, అటువంటి త్యాగాల వల్లే ఈ సంస్థకు ఒక ప్రత్యేక స్థానం వచ్చిందన్నారు. ఈ సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థి శక్తికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో గుర్తు చేస్తూ, సత్య కుమార్ యాదవ్ దేశభక్తి, యువజన శక్తిని ప్రోత్సహించే దిశగా పనిచేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నగర సంయుక్త కార్యదర్శి గిరి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాసుదేవ్, ఏబీవీపీ నాయకులు రాజేష్, విష్ణు, శశి, చరణ్, దయా, తరుణ్, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు మహేష్, పట్టణ, మండలాల అధ్యక్షులు , బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జానపద దినోత్సవం సంస్కృతికి పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: ఆగస్టు 22వ తేదీన జానపద దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం భారతీయ సంస్కృతికి పునాది అవుతుందని మానస నృత్య కళాకేంద్రం వ్యవస్థాపకులు ఆర్. మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన రాజమండ్రిలో కల్చరల్ మినిస్టర్ కందుల దుర్గేష్ వారి స్వగృహంలో రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఆగస్టు 22న నిర్వహించబోయే జానపద దినోత్సవం సిడిని వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.2025 మంది జానపద కళాకారులతో మహా బృంద నృత్యం జరుగుతుందని తెలిపారు. జానపద కళ వైభవం అనే కార్యక్రమాన్ని అనంతపురం పిటిసి గ్రౌండ్లో నిర్వహించబోతున్నారని చెప్పారు. ఇటువంటి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. రంగస్థలం సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దిపోగు ఆనంద్, డాన్స్ మాస్టర్ రమేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

హెడ్మాస్టర్ తిమ్మప్పకు సన్మానం

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని నాగేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదేళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ తిమ్మప్ప ఉపాధ్యాయులను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు, ఆయన నింబగల్లుకు బదిలీ అవుతున్న తెలియగానే విద్యార్థులు చాలా బాధపడ్డారు, అనంతరం ప్రతి ఉపాధ్యాయులు ఒక్కరు ఏదో ఒక రోజున ఏదో గ్రామానికి కచ్చితంగా బదిలీ కావాల్సిందేనని తిమ్మప్ప సార్ తెలిపారు, ఈ పాఠశాలకు చేసిన సేవలను గుర్తుచేసుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్ల పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం,...

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ ఐన 22 మంది ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానం చేశారు, వీరి స్థానంలో కొత్తగా నియమితులైన 17 మంది నూతన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థిని అరుణ శ్రీ రూ10, వేలు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మ రూ2 వేలు పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, పూర్వ హెచ్ఎం వివేకానందమూర్తి, బదిలీ ఉపాధ్యాయులు,నూతన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ జగదీష్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సుపరిపాలన ..

విశాలాంధ్ర - ఆగళి : ఆగళి మండలంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టీటీడీ సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చురుకుగా సాగుతుంది.మండలంలో హళ్లికేరా పంచాయతీలో 136 బూత్ లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనాలో చేసిన సంక్షేమల పథకాలు గురించి వివరించారు. అదేవిధంగా మొదటి గ్రామపంచాయతీలో నూట నలభై బూత్ లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సంక్షేమ కరపత్రాలు పంపిణీ చేసారు. కొమరేపల్లి పంచాయతీలో 133వ బూత్ ఆలూడి పంచాయతీలో 146 బ్యాడిగెర పంచాయతీలో 144 హెచ్డి హేళ్ళి పంచాయతీలో 146 బూత్ ఇరిగేపల్లి పంచాయతీలో 152 లో ను అదేవిదంగా కోడిపల్లి పంచాయతీ లో ను తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఈ సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో ఆగళి మండల జడ్పిటిసి ఉమేష్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పే స్వామి క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుమారస్వామి తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు కేంచయాదవ్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్,మాజీ ఎంపీపీ బసవరాజు, నాయకులు రాజగోపాల్, మల్లికార్జున పాల్గొన్నారు.

కొంకల్లును సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామంలో డెంగ్యూ వ్యాధితో పూజారి తిప్పన్న గురువారం మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే ఈ క్రమంలో శుక్రవారం గుడిబండ ఎంపీడీవో కేశవరెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, గుండుమల పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ లు కొంకల్లు గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా గ్రామములో పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు నీటి వనరులను శుభ్రం చేయడంతో పాటు.గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామస్తులతో వారు మాట్లాడుతూ మురుగునీరు చెత్తాచెదారం తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోని ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మురుగునీరు చెత్తాచెదారం నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు అలాగే ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు గ్రామంలోని మురుగునీటిని డ్రైనేజీలను చెత్తచెదరని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ను పిచికారి చేయాలని వారు ఆదేశించారు .ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా పని చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, సర్పంచ్ కవిత ఓబన్న, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్ అమరేష్ హరీష్ అజయ్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

7న మాదిగ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు జులై 7 న ఒంగోలు లో జరిగే మాదిగ మహా మేళాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై. భీమలింగ కోరారు. శుక్రవారం ఆయన కార్యక్రమంనకు ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. 30సంవత్సరాలుగా పోరాటాలు చేయడం వలనే ఎస్సి రిజర్వేషనల్లా వర్గీకరణ సాధించుకున్నామని, వర్గీకరణ చేసినందుకు రెండు తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రులకు, ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షులు బి.సంపత్, రమేష్, కిరణ్, మురళి, మల్లి, హనుమేష్, రామాంజినమ్మ, గోవింద్, నాగేంద్ర, రాజు, నల్లారెడ్డి, సురేష్, రాము,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిలువుటద్దం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి సుంకు రఘు దుకాణం ప్రక్కన బ్రాహ్మణ వీధి ప్రారంభంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది, మండల కేంద్రానికి ప్రతి చిన్న విషయానికి ప్రతి రోజు వేలమంది వాహనదారులు, పాదచారులు పశువులు, వెళుతూ వస్తూ ఉంటాయి అసలే వర్షాకాలం కావడంతో ఈ విద్యుత్ లైన్ పొరపాటున పాదచారులు పశువులు వాహనదారులు ఈ ప్రదేశంలో విద్యుత్ ఘాతానికి గురి అయ్యే అవకాశం ఉన్నది, మండల కేంద్రములో ప్రధాన రహదారిలో ఇలా ఉంటే మరి క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఎన్నోసార్లు ఈ రహదారిలో ఆ శాఖ అధికారులు వెళుతున్నాను ఈ దృశ్యం అగుపించలేదా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్లక్ష్యపు ధోరణి వదిలిపెట్టి ప్రజలు విద్యుత్ ఘాతానికి గురి కాకుండా సేవలు అందించాల్సిన అవసరం ఉంది.

మూడ్రోజులు కొళాయి నీళ్లు తాగొద్దు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మూడు నెలల నుండి శ్రీరామ్‌రెడ్డి మంచినీటి పథకానికి సంబంధించిన కార్మికులు సమ్మెలో ఉండడం వలన నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. శుక్రవారం నుండి కార్మికుల విధుల్లోకి చేరడంతో తాగునీటి సరఫరా మొదలైంది. కళ్యాణదుర్గం పట్టణంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో కుళాయిలలో మంచినీరు ఎరుపు రంగులో వస్తున్నదనీ, ఈ నీటిని మూడు రోజుల వరకు నేరుగా వాడకుండా మరగపెట్టి తాగాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని నగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం పోరుమామిళ్ల కాశి నాయన మండలం ఓబులాపురం గ్రామ వివేకానందా ఫౌండేషన్ నిర్వాహకులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాసులు సూచనల మేరకు వివేకానంద ఫౌండేషన్ దాత 50 వేల రూపాయలు వెచ్చించి విగ్రహ ఆవిష్కరణ చేశారు. రాజోలు శ్రీధర్ రెడ్డి, ఓబులేసు, రాజు, శ్రీనివాసరెడ్డి, యదునందన రెడ్డి, రవి పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళులు

విశాలాంధ్ర-యాడికి: భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి, భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని రాయల్ చెరువు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, అల్లూరి సాహసం, పింగళి వెంకయ్య గారి దేశభక్తి, స్వామి వివేకానంద గారి ఆధ్యాత్మిక దృక్పథం ఇవన్నీ నేటి యువతకు దిశానిర్దేశం చేస్తాయి. వీరి ఆశయాలను తెలుసుకొని, అనుసరించటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ క్లబ్ సభ్యులు ప్రసాద్, ఇస్మాయిల్, సత్యనారాయణ, కులశేఖర్ నాయుడు, సూర్యనారాయణ, మంజు, రవికుమార్ రెడ్డి, రవి ప్రసాద్, మురళి, శేషనంద్ రెడ్డి, ట్రెజరర్ అల్లా బకాష్, సెక్రటరీ రామ్‌నాథ్ పాల్గొన్నారు.

నేడు సుపరిపాలనలో పాల్గొననున్న మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: నేడు (శనివారం)ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం డొనేకల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొననున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో మంత్రి కేశవ్ పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.